క్లుప్తంగా

కేటీఆర్‌ను కలిసిన జెడ్పీ మాజీ చైర్మన్



నిజామాబాద్ అర్బన్ : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆదివారం జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మాజీ మేయర్ నీతుకిరణ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి జిల్లాలో పార్టీ పరిస్థితులపై చర్చించారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ ఉన్నారు.

ఆకులకొండూరులో క్రికెట్ టోర్నమెంట్



నిజామాబాద్ రూరల్ : మండలంలోని ఆకుల కొండూరులో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం నిర్వహించారు. మండల బీజేపీ కార్యదర్శి కొండూరు మధు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. యువకుల్లోని క్రీడా స్ఫూర్తి నింపడానికి పోటీలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బీజేపీ జిల్లా నాయకులు పద్మారెడ్డి బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మాదిగలకు 11 శాతం వాటా కేటాయించాలి



నిజామాబాద్‌అర్బన్ : ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు 11 శాతం వాటా కేటాయించాలని మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేశ్ డిమాండ్ చేశారు. నగరంలోని పాత అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ, అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డిలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాదిగ ఉద్యోగులు మందకృష్ణ వెంటే ఉంటారని అన్నారు. ఈ సమావేశంలో మాదిగ ఉద్యోగులు తెడ్డు గంగారాం, మహేష్ కుమార్, పోశెట్టి, రమేష్, వినోద్, నరేష్, దుర్గయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ దిష్టిబొమ్మ దహనం



సిరికొండ: మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. అమెరికాలో ఉన్న భారతీయుల చేతులు, కాళ్లకు సంకెళ్లు వేసి ఇండియాకు తరలించడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయుల విషయంలో ట్రంప్ చాలా దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. ఈకార్యక్రమంలో రమేష్, దామోదర్, లింబాద్రి, కిషోర్, రమేష్, ఆశిష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆదివారం భీంగల్ శివసాయి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు ప్రదీప్తి, వైద్యులు సూర్యానారాయణ, పిల్లల వైద్యులు జైపాల్, అనిల్‌కుమార్‌లు గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. షుగర్, బీపీ పరీక్షలు చేసి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శిబిరంలో 300 మందికి పరీక్షలు చేశారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో 22వ ఉచిత వైద్య శిబిరమని ఆస్పత్రి చైర్మన్ సాయికుమార్‌యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ సుమన్, బాలగంగారాం, నర్సయ్య, ఆకుల రాములు, మూత లింబాద్రి, రామడుగు మహేందర్, సిబ్బంది షావుద్దీన్, రాజు, నందిని, అవంతిక, మౌనిక, సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి నోచుకోని యూనిఫాంలు

- కొందరు హెచ్‌ఎంల తీరుతో.. అభాసుపాలవుతున్న దుస్తుల పంపిణీ
- దుర్వినియోగమవుతున్న ప్రజాధనం
- పట్టించుకోని విద్యా శాఖ అధికారులు



ధర్పల్లి మండలంలోని ఓ పాఠశాలలో మూలన పడేసిన యూనిఫాంలు

సిరికొండ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న రెండు జతల ఉచిత దుస్తులు పంపిణీకి నోచుకోవడం లేదు. ముఖ్యంగా ఉన్నత పాఠశాలల్లో కొందరు ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యంతో విలువైన ప్రజాధనం వృథా అవుతున్నది. క్రీడా, కలర్ దుస్తులు పేరిట యూనిఫాం మార్చడంతో విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన దుస్తులను మూలకు పడేస్తున్నారు. మరికొందరు ప్రధానోపాధ్యాయులు నాణ్యత లేవని నెపంతో స్టోర్‌రూంలలో పడేస్తున్నారు. దీంతో పేద విద్యార్థులకు అందాల్సిన రెండు జతల దుస్తులు పంపిణీకి నోచుకోవడం లేదు.

రెండు జతల దుస్తుల కోసం రూ. 600 ఖర్చు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం, ఉచిత పుస్తకాలు, రెండు జతల ఉచిత దుస్తులు ప్రతి ఏటా అందిస్తున్నది. జిల్లాలో మధ్యాహ్న భోజనానికి నెలకు రూ. 8 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నది. రెండు జతల ఉచిత దుస్తులను కుట్టించడం కోసం రూ. 90.05 లక్షలను వెచ్చిస్తున్నది. ఒక్కో విద్యార్థికి రెండు జతల దుస్తుల కోసం రూ.600 ఖర్చవుతోంది. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 95 వేల మంది విద్యార్థులున్నారు. ఈ లెక్కన దుస్తుల కోసం రూ.5.70 కోట్ల నిధులను ప్రతి ఏటా జిల్లాలో ఖర్చు చేస్తున్నది. ఇటీవల ధర్పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి సంబంధించిన అవినీతి ఆరోపణలలో విచారణ చేస్తే దుస్తులు పంపిణీ చేయకుండా, అలాగే ఒక గదిలో దాచి ఉంచడం బయటపడింది. ధర్పల్లి మండలంలోని దుబ్బాక ఉన్నత పాఠశాలలో దుస్తులను పంపిణీ చేయకుండా వృథాగా పడవేశారు. జిల్లాలో చాలా పాఠశాలల్లో ఇదే దుస్థితి నెలకొంది. విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

యూనిఫాం మార్చడంతోనే..

జిల్లాలో ప్రస్తుతం 226 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలల్లో ప్రభుత్వం సరఫరా చేసే యూనిఫాంలకు బదులు ప్రధానోపాధ్యాయుడు నిర్ణయించిన యూనిఫాంలు కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు ప్రధానోపాధ్యాయులు బుధ, శనివారాల్లో స్పోర్ట్స్ డ్రెస్‌లు కొనుగోలు చేసి ఖచ్చితంగా వేసుకురమ్మని ఆదేశాలు జారీ చేస్తున్నారు. కలర్ యూనిఫారం, స్పోర్ట్స్ డ్రెస్‌లు వాడటంతో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫాం దుస్తులు స్టోర్ రూంలకు చేరుతున్నాయి. వారంలో కనీసం రెండు రోజులైన యూనిఫాం వేసుకునేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

'పని చేసేవారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు'



మాట్లాడుతున్న గడుగు గంగాధర్

నిజామాబాద్ సిటీ : అభివృద్ధి కోసం నిధులు తీసుకువస్తూ, పని చేసేవారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని అర్సపల్లిలో తాజామాజీ కార్పొరేటర్ ముచ్కూరు లావణ్య ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గడుగు గంగాధర్ మాట్లాడుతూ అర్సపల్లిలో సుమారు రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేశారన్నారు. అనంతరం వీడీసీ సభ్యులు కార్పొరేటర్ ముచ్కూరు లావణ్య దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరాల రత్నాకర్, రాంభూపాల్, ప్రీతమ్, మాజీ కార్పొరేటర్లు పంచరెడ్డి నర్సుబాయి, పంచరెడ్డి సుదర్శన్, రఘువీర్, సిర్ప లింగం, సవిత, సిర్ప నాగయ్య, సిర్ప కిరణ్, గౌరారం సాయిలు, గంగాధర్, రాజన్న, అబ్బయ్యలు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపన విగ్రహాలకు ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

వర్ని : మండలంలోని కూనిపూర్ గ్రామంలో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా ఆదివారం యజ్ఞము, హోమం, విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆలయ ప్రారంభంతో పాటు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని చేపట్టనున్నామని నిర్వాహ కులు తెలిపారు.

ఘనంగా యాదగిరి సంస్మరణ సభ



నివాళులు అర్పిస్తున్న నాయకులు

నిజామాబాద్ రూరల్ : నగరంలోని ఒకటో డివిజన్‌లో గల ఖానాపూర్‌లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం యాదగిరి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర కార్యదర్శి దేవరాం మాట్లాడుతూ కులవివక్షకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాల్లో యాదగిరి పోరాటం చేశాడన్నారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.గోదావరి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. గంగాధర్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు జయప్రద, జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెమ్మ, సహాయ కార్యదర్శి నాగమణి, కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, గంగాధర్, నాగరాజు, సునంద, నర్సక్క, స్వప్న, బాలలక్ష్మి, గీత, అనిత, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ముదక్‌పల్లిలో నిర్వహించిన సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



పడకల్ తండాలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

జక్రాన్‌పల్లి : మండలంలోని పడకల్ తండాలో గల ప్రభుత్వ గిరిజన ప్రాథమికోన్నత పాఠశాలలో 2006–07 బ్యాచ్‌కు చెందిన ఏడో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన హెచ్‌ఎం రామాచారి, ఉపాధ్యాయులు వసంత, కవిత, నీరజా, భారతి,రాజ సులోచనలను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎంతో సరదాగా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సంతోష్, సురేష్, వినయ్, ప్రకాశ్, సంతు, తదితరులు పాల్గొన్నారు.

ముదక్‌పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో..

మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–01 పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత విద్యార్థులందరూ ఒకే వేదికపైకి రావడంతో రోజంతా ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవీణ్, రాములు, సుమలత, రవి యాదవ్, మహేష్‌రెడ్డి, సంజీవ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మోస్రా పాఠశాల విద్యార్థులు..

నిజామాబాద్ అర్బన్ : మోస్రాకు చెందిన 1996–97 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నగరంలోని నిఖిల్ సాయి హోటల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చాలా ఏళ్ల తర్వాత విద్యార్థులందరూ కలుసుకోవడంతో రోజంతా ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు.



సమ్మేళనంలో పాల్గొన్న మోస్రా పాఠశాల పూర్వ విద్యార్థులు

అధ్యాత్మికం

శ్రీఆనందగిరి లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పల్లకీ సేవలో పాల్గొన్న గ్రామస్తులు

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్‌లో శ్రీఆనందగిరి లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు దండాల మోహన్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు డిష్ బాలయ్య, డైరెక్టర్ తిరుపతి, మద్దుల శ్రీనివాస్, జాగృతి అధ్యక్షుడు అజయ్, గ్రామ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ ఉత్సవాలు



ఇందల్వాయి: చంద్రాయన్‌పల్లి గ్రామంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం, భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయంలో వైభవంగా ఉత్సవాలు



సిరికొండ: మండలంలోని తూంపల్లి అడవుల్లో కొలువైన ఎదురుకొండ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వైభవంగా రథోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నిజామాబాద్–1 డిపో వారు మండల కేంద్రం నుంచి గుట్ట పైకి బస్సులను నడిపారు.

నేడు వారాహీదేవి ఆలయ శంకుస్థాపన

నిజామాబాద్ రూరల్ : వారాహీదేవి అమ్మవారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతిస్వామి చేతులమీదుగా జరగనుందని ఆలయ నిర్మాత మంచాల జ్ఞానేందర్‌గుప్తా తెలిపారు. ఇందూర్ నగరంలోని ఈశాన్య భాగంలోగల అమ్మ వెంచర్‌లో సోమవారం ఉదయం 7 గంటలకు ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. ఈకార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డిలు హాజరుకానున్నారు.

ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



సిరికొండ: రావుట్ల గ్రామంలోని శ్రీ గాడిమాకుల రాజరాజేశ్వరస్వామి ఆలయంలో వార్షిక ఉత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డిని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆహ్వానించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం వారు ఎమ్మెల్యేను కలిశారు. ఈ నెల 12న జరిగే స్వామి వారి రథోత్సవంలో పాల్గొనాలని కోరారు. ఉత్సవాల పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వీడీసీ చైర్మన్ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, నాని, గంగాధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అంకాపూర్‌ను సందర్శించిన సిద్దిపేట ఎఫ్‌ఆర్‌వో సభ్యులు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆదివారం సందర్శించారు. భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఎఫ్‌ఆర్‌వో సభ్యులు అంకాపూర్‌లో పసుపు, ఎర్రజొన్న పంటలను పరిశీలించారు. అలాగే నీటి నిలువ తొట్టెలు, విత్తన శుద్ధి కర్మాగారాల వివరాలను తెలుసుకున్నారు. ఎఫ్‌ఆర్‌వో చైర్మన్ బొంగురం యెల్లా రెడ్డి, డైరెక్టర్స్ బీ రాజిరెడ్డి, దండు శంకర్, రఘుపతి, భూం రెడ్డి, దేవిరెడ్డి, చేగూరి శంకర్, దేవయ్య, సీఈవో కనక రాజు, రమేష్, కేకే భాజన్న తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో కమ్మర్‌పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా ఆకుల బాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా జోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా చిలివేరి పవన్‌కుమార్, కోశాధికారిగా చంద్రశేఖర్‌లను ఎన్నుకున్నారు.

ఉర్దూ అకాడమీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

సిరికొండ: రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్‌ను మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం కలిశారు. జిల్లా కేంద్రంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, ఆసిఫ్, రొండ్ల గోవర్ధన్‌రెడ్డి, తదితరులున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	87,100	వెండి(కిలో)	99,500
22 క్యారెట్స్	80,382		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	35	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	10	20	కరివేపాకు	60	100
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	తండేల్(తెలుగు)-11.00 1.45 4.40 7.35 10.30
స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-1.30, 7.30
స్క్రీన్-3	పట్టుదల(తెలుగు)-11.00,1.40, 4.30, 7.20, 10.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	పట్టుదల(తెలుగు)-10.05,1.15, 4.25,7.35,10.45
స్క్రీన్-3	స్కై ఫోర్స్(హిందీ)-10.15 డాకు మహారాజ(తెలుగు)-1.00, 7.20 దేవా(హిందీ)-4.05, 10.25
స్క్రీన్-4	దేవా(హిందీ)-10.00, 7.10 స్కై ఫోర్స్(హిందీ)-1.15, 10.25 మదగజరాజ(తెలుగు)-4.00
లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	పట్టుదల (తెలుగు)
నటరాజ్	బాదాస్ రవికుమార్(హిందీ)-
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం



రిటైర్డ్ టీచర్లను సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు

నిజామాబాద్ అర్బన్ : పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం సంఘం కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి జెండా ఎగురవేశారు. అనంతరం రిటైర్డ్ టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ టీచర్ల సమస్యలపై పీఆర్టీయూ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగ మహేందర్ రెడ్డిని గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్

వర్ని: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ సూచించారు. ఆదివారం వర్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాయిలు, ఉపాధ్యక్షుడిగా సాయి చరణ్, సాయవ్వ, ప్రధాన కార్యదర్శిగా లింగయ్య, సహాయ కార్యదర్శిగా రేఖ, మారయ్య, కోశాధికారిగా రాజులను ఎన్నుకున్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ ,శిరోమణి, లక్ష్మీ, గంగారం పాల్గొన్నారు.